# మనకు దైవికమైన మాదిరి

అనేక కారణాలనుబట్టి, సర్వోన్నతుని అద్వితీయ కుమారుడు సామాన్యుడుగా ఈ లోకానికి అరుదెంచాడు. ఆయన కొండమీద ప్రసంగంతోపాటు అనేకమైన దైవ ఉపదేశాలను చేశాడు. ఆయన వచ్చిన కారణాలలో మరియొకటి తన రక్తాన్ని కార్చడానికి. ఇంకో కారణం మరణాన్ని జయించడం. ఆయన మనకు మాదిరియగునట్టు అవతరించాడు. పిల్లలు తమ తల్లిదండ్రులను అనుకరిస్తారన్న సంగతి పరలోకపు దేవునికి తెలుసు. పెద్దలైన వారికి సహా మాదిరి అవసరమైయుంటుంది. ఆయన అడుగు జాడలలో పరిపూర్ణంగా ఎవరమును అనుసరించజాలము, అయితే పరిపూర్ణమైన మాదిరి ఉన్నదని మనం ఆనందిస్తాం.

## ఆయన యౌవనము

బాలబాలికలకు ప్రభువు మాదిరియై ఉన్నాడు. క్రీస్తు యొక్క నవ యౌవనపు కాలాన్ని గూర్చి పరిశుద్ధాత్మ మనకు కొద్దిగా సూచించాడు. లూకా 2:51 ఆయన మరియ యోసేపులకు "లోబడియున్నట్టు" వ్రాయబడియుంది. పిల్లలు అలాగే తమ తల్లి దండ్రులకు లోబడవలెననేది జీవితానికి సంబంధించిన మొదటి సూత్రాల్లో ఒకటి. కాని దాని ప్రాధాన్యత చాలా అలక్ష్యం చేయబడుతుంది.

పైగా, బాల్య దినాల్లోనుండి ప్రభువు మత భక్తిని కనుపరచాడు. ఆయన తన "తండ్రి పనులమీద నుండవలెనని" అన్నాడు (లూకా 2:49). ఆయన "అడవి ఓట్ ధాన్యం" అనే విత్తనాలను, పాపాన్నీ నాటలేదు. తమ బాల్య దినాలనుండి పవిత్రంగాను, భక్తిగాను ఉండ అలవరచుకోడానికి ప్రభువైన యేసు నవ యువకులకు మాదిరియై యున్నాడు.

## మత సంబంధం కాని ఆయన పని

ప్రభువు వడ్రంగి పనిని చేసినట్టు లేఖనాల్లో తలవని తలంపుగా వ్రాయబడలేదు (మార్కు 6:3). వడ్రంగపు వృత్తిని కొనసాగించాలని ఆయన ఎన్నడు భావించలేదు, కాని ఆయన ఆ వృత్తిని నేర్చుకొనడంలో ఉన్న మంచి భావనను గుర్తించడానికి యిది పెట్టబడినట్టుంది. బాలునికి ఏదేని ఒక వృత్తిని నేర్పకపోతే, దొంగిలించడం నేర్పినట్టేయని ప్రాచీన రబ్బీలు యూదా జాతి తల్లిదండ్రులకు బోధించారు.

## ఆయన బాప్తిస్మం

గలిలయనుండి యోహాను బాప్తిస్మమిస్తున్న చోటికి దాదాపు డెబ్బై మైళ్లు బాప్తిస్మం పొందడానికి గాను నడిచి పోయాడన్న వాస్తవం, ప్రభువును మనకు మాదిరిగా ఉంచుతుంది. బాప్తిస్మం పొందడానికి నీవు ఎంతదూరం నడిచిపోతావు? కొందరు ఒక అడుగు కూడా నడవరు, మరి కొందరైతే బాప్తిస్మాన్నే నిరాకరిస్తారు. ఈలాటి ప్రజలు ప్రభువైన యేసు యొక్క మాదిరిని లక్ష్యపెట్టుట లేదని విదితమౌతుంది. పాపములు కడిగివేసికొనడానికి ఆయనకు ఏమియు లేనందున ఈ మాదిరి యింకా స్థిరమై యుంటుంది. ఇంకను, బాప్తిస్మం కొరకు ఆయన నిర్బంధం చేశాడు. యూదా జనులందరు బాప్తిస్మం పొందవలసిందిగా తన తండ్రి ఆజ్ఞాపించినందున, ఆయనకు పాపం లేకపోయినా, దేవుని యొక్క ప్రతి ఆజ్ఞను నెరవేర్చగోరి ఆయన ఈ కార్యం జరిగించాడు. నీతి యావత్తు నెరవేర్చడంలో ఆయన సువార్తికుని (బాప్తిస్మమిచ్చు యోహాను) తోనే ఈ విషయం మాట్లాడవలసి వచ్చింది. ఆయనయే ఈ విషయంలో ఆసక్తి చూపించాడు. నీ జీవితానికి సంబంధించినంతవరకు ఈ విషయంలో ప్రభువైన యేసుయొక్క మాదిరిని గూర్చి ఏమి చెప్పుతావు?

## ఆయన శోధనను ఎదిరించుట

ఆయన శోధనను ఎదుర్కొనడంలో గొప్ప మాదిరియై ఉన్నాడు. మానవ జీవిగా, మనం ఎలాగో అలాగే ఆయన కూడా శోధనకు లోనైయ్యారు. కీడును ప్రతిఘటించడంలో మనం లేఖనపు కొటేషన్లను ఉపయోగించడం ఒక మార్గం. ప్రభువైన యేసుకు పాత నిబంధన లేఖన భాగాలు తెలుసు, ఆయన వాటిని కోట్ చేయగలిగాడు. దేవుని వాక్యము వాడిగల ఖడ్గము, అపవాది దాని ఖండన శక్తికి నిలువలేదు. అందువలన, నీవు నేను మన ఆత్మలను అపాయంలో ఉంచుకోకుండ ఉండగోరితే, అపవాది యొక్క సవాలును ఎదిరించడానికి ఆ గొప్ప మాదిరిని అనుసరించుదాం. మనం బైబిలు నేర్చుకొని దానిని కోట్ చేయగలిగియుండాలి.

## నశించినవారిపట్ల ఆయన ప్రేమ

మన గొప్ప మాదిరిలో, పాపుల ఆత్మలకు ఉపదేశం అందించడం మరొక గొప్ప లక్షణమైయుంది. తన దినంలోని మత నాయకుల అభిమానాన్ని కోల్పోయే స్థితిలో, ప్రభువు పాపులతోను సమాజంలో తృణీకరింపబడినవారితోను తన సమయాన్ని గడిపారు. ఆయన ఆకలిగొనియున్నా, ఒక సందర్భంలో, భౌతికమైన భోజనమునందు శ్రద్ధను కోల్పోవునంత తీవ్రంగా పాపితో మాట్లాడుటలో ఆయన నిమగ్నమైనాడు. ఇతరులతో సువార్తను పంచుకొనడంలో నీవు వెనుకంజ వేస్తున్నట్టయితే, ఈ విషయంలో నీవు నాయకుని అలక్ష్యం చేస్తున్నావన్నమాటే.

## తన శత్రువులపట్ల ఆయన ప్రేమ

తన్ను అవమాన పరచినవారిపట్ల ప్రభువు ప్రదర్శించిన స్వభావము, ఆయన జీవితంలో గొప్ప అధ్యాయంగా రూపొందింది. మనకు మేలుచేసే వారిపట్ల మనం మేలు చేసేవారమై ఉండగా, తన్ను అవమానపరచే వారిపట్ల ఆయన ప్రేమయు, కనికరమును గల హృదయాన్ని కలిగియున్నారు. "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని" ఆయన సిలువ మీదనుండి పలికారు (లూకా 23:34). పేతురు యిలా వ్రాశాడు,

> ... క్రీస్తు కూడా మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచి పోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడ లేదు (1 పేతురు 2:21, 22).

వీటన్నిటి విషయములో మనము ప్రభువును వెంబడిస్తామో లేదో సందేహమే, కాని ప్రయత్నం చేయక పోవడం పాపం, సంవత్సరాలు గడిచే కొద్దీ ఎదుగుతాం.

## తండ్రికి ఆయన విధేయత

భూ సంబంధమైన తల్లిదండ్రులుగా ఎంచబడిన వారికి విధేయత చూపిన ప్రభువు యొక్క అనుభవం గెత్సేమనే తోటలో తన పరలోకపు తండ్రికి లోబడుటలో సహాయపడింది. ఎరుకైన ఆ స్థలములో రమారమి అర్ధరాత్రి ప్రాంతంలో, మన యజమానుడు సాష్టాంగపడి, "మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను" (హెబ్రీ. 5:7). ఆయన చావ గోరలేదు. సిలువలో మేకులతో కొట్టబడడమంటే నీకు నాకు ఎంత బాధగా ఉంటుందో, ఆయనకు కూడా అంతే బాధగా ఉంటుంది. ఆయన తన భౌతిక కోర్కెను కాదనుకోవలసి వచ్చింది. "ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయత నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధ పొందినవాడై ... తనకు విధేయులైన వారికందరికి నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ. 5:8–10).

మనకు కావలసిన వాటిని ఉపేక్షించుకోకుండ. స్వార్థ రహితంగాను పరిపూర్ణంగాను మనలను మనం సమర్పించుకొనడానికి యిష్టపడకుంటే, అప్పుడు విధేయత చూప మనం నేర్చుకోలేదు. ఆయన దేవుని కుమారుడు గనుక భౌతికంగా హింస పెట్టబడడం నుండి మినహాయింపు కావాలని ఆయన కోరలేదు. ఆయనకు అట్టి స్వభావమున్న కారణాన, దీవెనకరమైన ఆయన మాదిరిని వెంటాడకుండ ఎలా నిరాకరించగలము? (ఫిలిప్పీ. 2:5 చూడు.)